జనం కోసం - మన అక్షరం

# అక్షర వెలుగు

TELTEL02057

www.aksharavelugu.com

తెలుగు దిన పత్రిక

మంగళ వారం

19.04.2022

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్

సంపుటి - 01, సంచిక-54

పేజీలు - 4 వెల రూ. 5

**విలేకరులు కావలెను**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో విలేకరులుగా పనిచేయడానికి ఆహ్వానిస్తున్నాము. సామాజిక దృక్పదం, అవినీతి, అక్రమాలపై అక్షర గళాన్ని వినిపించే దమ్మున్న విలేకరులు 'అక్షర వెలుగు' తెలుగు దిన పత్రికలో పని చేయడానికి ఈ క్రింది మేయిల్ అడ్రస్‌కు వివరాలను పంపండి

aksharavelugudaily@gmail.com

8985893382

Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Karimnagar, Warangal, Mahaboobnagar, Kammam, Medak

# ఈ-కామర్స్‌పై జాతీయ విధానం రావాలి





- ప్లీనరీ ఏర్పాట్లపై కెటిఆర్ సమీక్ష
- కమిటీలు ఏర్పాటు ..ఆహ్వానాల అందచేత
- పాలమూరు కోసం బిజెపి ఏం చేసింది ?
- కర్నాటకలో పనులకు 40శాతం మంత్రులకు కమిషన్లు
- గుజరాత్‌లో కరెంటు కావాలని రైతులు రోడ్డెక్కుతున్నారు
- కర్నాటక వెళ్లి అక్కడ పాదయాత్ర చేయి
- బండి సంజయ్‌కు సవాల్ చేసిన మంత్రి కెటిఆర్

- సాంకేతికతను అందిపుచ్చుకుని సాగాలి
- ఆన్‌లైన్, సైబర్ సెక్యూరిటీపై శ్రద్ధ తీసుకోవాలి
- తెలంగాణ అభివృద్ధిపై కేంద్రం నిర్లక్ష్యం
- అనేక పథకాలకు కేంద్రం మోకాలడ్డుతోంది
- పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ భేటీలో మంత్రి కెటిఆర్

**హైదరాబాద్, ఏప్రిల్ 18 (అక్షర వెలుగు):** ఈ-కామర్స్‌పై కేంద్ర ప్రభుత్వం సత్వరమే జాతీయ విధానాన్ని తీసుకుని రావాలని తెలంగాణ ఐటీ, పురపాలకశాఖ మంత్రి కేటీఆర్ డిమాండ్ చేశారు. పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ అండ్ కామర్స్ సమావేశం నగరంలోని శాసనసభ కమిటీ హాలులో జరిగింది. కమిటీ చైర్మన్ విజయ సాయిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పలువురు సీనియర్ ఎంపీలతో పాటు కేంద్ర ప్రభుత్వానికి చెందిన వివిధ శాఖల ప్రతినిధులు, బ్యాంకింగ్, ఈ-కామర్స్ సంస్థలకు చెందిన సీనియర్ ప్రతినిధులు పాల్గొన్నారు. తెలంగాణ సీఎస్ సోమేశ్‌కుమార్, ఐటీ, పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్‌తో పాటు ఇతర శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా వస్తున్న సాంకేతిక, సాఫ్ట్‌వేర్ రంగంలోని విప్లవాత్మక మార్పులను భారతదేశం అందిపుచ్చుకోవాలన్నారు. ఇందుకు సంబంధించి అవసరమైన విధానపరమైన నిర్ణయాలతో పాటు మౌలిక వసతుల కల్పనపై వేగంగా చర్యలు తీసుకోవాలని కేటీఆర్ అన్నారు. ఈ-కామర్స్‌పై జాతీయపరమైన పాలసీని సత్వరమే తీసుకురావాలన్న కేటీఆర్.. ఇందులో ఈ-కామర్స్‌కు అనుబంధంగా ఉన్న ఆన్‌లైన్ మోసాలు, సైబర్ సెక్యూరిటీ, మొబైల్ పేమెంట్స్, అత్యుత్తమ ఇంటర్‌నెట్ సౌకర్యం అందుబాటులో ఉండడం వంటి సంబంధిత రంగాలపై విప్లవాత్మకమైన 2

# వారసత్వంతో కాదు జవసత్వంతో ముందుకు వెళ్లాలి



- రాజకీయాల్లో విలువలు, నైతికత అత్యంత ఆవశ్యకం - ఉపరాష్ట్రపతి
- మన నడవడిక, ప్రవర్తన ప్రజలను ప్రభావితం చేస్తాయి
- ప్రజాస్వామ్య వ్యవస్థలో దిగజారుడుతనం, వ్యక్తిగత విమర్శలు ఆందోళనకరం
- పత్రికలు సైతం సత్యానికి దగ్గరగా, సంచలనానికి దూరంగా ఉండాలి
- -పిన్నమనేని కోటేశ్వరరావు విగ్రహాన్ని ఆవిష్కరించిన ఉపరాష్ట్రపతి

**మచిలీపట్నం, ఏప్రిల్ 18 (అక్షర వెలుగు):** రాజకీయాల్లో ఇటీవలి కాలంలో ప్రత్యర్థులపై చేస్తున్న విమర్శల విషయంలో దిగజారుడుతనం, ప్రసంగాల్లో స్థాయిని మరచి మాట్లాడడం ఆందోళనకరమైన పరిస్థితికి దారితీస్తోందని గౌరవ భారత ఉపరాష్ట్రపతి శ్రీ ముప్పవరపు వెంకయ్యనాయుడు పేర్కొన్నారు. జాతీయ రాజకీయాలతోపాటు ప్రాంతీయ రాజకీయాల్లోనూ ఈ పరిస్థితి స్థాయి దాటుతోందని, ఇలాంటి వాటి కారణంగా ప్రజాస్వామ్యం నవ్వులపాలయ్యే ప్రమాదం ఉందన్న విషయాన్ని నాయకులు, భవిష్యత్తులో నాయకులు కావాలనుకునేవారు గుర్తుంచుకోవాలని ఆయన సూచించారు. రాజకీయాల్లో విలువలు, నైతికత అత్యంత ఆవశ్యకమన్న ఆయన... మన నడవడిక, ప్రవర్తన, వ్యవహార శైలి జనాలను ప్రభావితం చేస్తాయని, జీవితంలో విలువలు పాటించిన నాయకులనే జాతి కలకాలం గుర్తుంచుకుంటుందన్నారు.కృష్ణ జిల్లా రాజకీయాలపై తనదైన ముద్రవేసిన ప్రజానాయకుడు శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు విగ్రహాన్ని సోమవారం మచిలీపట్నంలో ఉపరాష్ట్రపతి ఆవిష్కరించారు. 3

# ఆమ్వేకు ఈడి షాక్

ఆస్తుల అటాచ్..బ్యాంక్ అకౌంట్ సీజ్ 2

**హైదరాబాద్, ఏప్రిల్ 18 (అక్షర వెలుగు):** మల్టీలెవల్ మార్కెటింగ్ సంస్థ ఆమ్‌వేకు ఈడీ షాక్

## జిల్లాలో 38 లక్షల గోనెసంచుల అవసరం ఏర్పాట్లు చేస్తున్న పౌరసరఫరాల శాఖ అధికారులు

2

## ధాన్యం సేకరణకు గోనె సంచుల సవాల్ ఒకేసారి ధాన్యం వస్తే తరలింపు కష్టమే తలలు పట్టుకుంటున్న పౌరసరఫరా అధికారులు

## చిరుమర్తికి పితృవియోగం సిఎం కెసిఆర్ సంతాపం

2

## టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని రద్దు చేస్తానని అన్నానా అనవసరంగా మంత్రులు నోరు పారేసుకుంటారా గవర్నర్ తమిళసై వ్యాఖ్యలు

# బండి సంజయ్ యాత్రలో ఉద్రిక్తత




- అడ్డుకునే ప్రయత్నం చేసిన టిఆర్ఎస్ కార్యకర్తలు
- బిజెపి,టిఆర్ఎస్ పరస్పర నినాదాలతో టెన్షన్
- పరిస్తితిని అదుపులోకి తెచ్చిన పోలీసులు
- కెసిఆర్ హామీలు విస్మరించారని యాత్రలో సంజయ్ విమర్శలు

**జోగులాంబ గద్వాల, ఏప్రిల్ 18 (అక్షర వెలుగు):** బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ పాద యాత్రలో ఉద్రిక్తత నెలకొంది. ఇటిక్యాల మండలం వేముల గ్రామంలో పాదయాత్రను అడ్డుకునేందుకు టీఆర్ఎస్ కార్యకర్తలు ప్రయత్నించారు. దీంతో పోటా పోటీగా బీజేపీ, టీఆర్ఎస్ కార్యకర్తలు నినాదాలు చేసుకున్నారు. సంజయ్ గో బ్యాక్ అంటూ టీఆర్ఎస్ నేతలు నినాదాలు చేశారు. ప్రతిగా కెసిఆర్ డౌన్ డౌన్ అంటూ బిజెపి కార్యకర్తలు నినాదాలు చేశారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారుతుండటంతో... రెండు పార్టీల కార్యకర్తలను 3

# బ్రిటిష్ ప్రధాని బోరిస్ పర్యటన ఖరారు

- 21.22 తేదీల్లో భారత్ పర్యటన
- 21న నేరుగా గుజరాత్‌కు రాక
- 22న ఢిల్లీలో ప్రధాని మోడీతో భేటీ




**న్యూఢిల్లీ, ఏప్రిల్ 18 (అక్షర వెలుగు):** బ్రిటన్ ప్రధాని బోరిస్ జాన్సన్ భారత పర్యటన ఖరారైంది. ఈనెల 21న ఆయన లండన్ నుంచి బయల్దేరి నేరుగా గుజరాత్‌లోని అహ్మదాబాద్‌కు చేరుకుంటారు. అక్కడ పలు కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం 22న ఢిల్లీకి చేరుకుంటారు. ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ అవుతారు. ఈ సందర్భంగా ఇద్దరూ పలు కీలక అంశాలపై చర్చలు జరుపుతారని బ్రిటన్ ప్రధాని కార్యాలయం ప్రకటించింది. వ్యూహాత్మక రక్షణ, దౌత్య, ఆర్థిక భాగస్వామ్యాలపై ఇద్దరూ చర్చించనున్నారు. బ్రిటీష్ ప్రధాని బోరిస్ జాన్సన్ రెండ్రోజుల పాటు భారత్‌లో పర్యటించ నున్నారు. ఈ నెల 21, 22 తేదీల్లో ఆయన పర్యటించనున్నారు. ఈ నెల 21న ఆయన నేరుగా గుజరాత్‌లోని అహ్మదాబాద్‌కు చేరుకుంటారు. ప్రముఖ పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీతో తొలిరోజే గుజరాత్‌లో బోరిస్ జాన్సన్ సమావేశం కానున్నారు. గుజరాత్‌లో పర్యటిస్తున్న తొలి బ్రిటన్ ప్రధాని ఆయనే కావడం విశేషం. అలాగే ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి భూపేంద్రభాయ్ పటేల్‌ను కలుస్తారు. సబర్మతి ఆశ్రమంలో గాంధీకి ఆయన నివాళులర్పిస్తారు. వడోదర సమీపంలోని ప్రముఖ పారిశ్రామిక ప్రాంతమైన హలోల్‌ను సందర్శిస్తారు. గాంధీనగర్‌లోని అక్షరధామ్ ఆలయాన్ని కూడా బ్రిటన్ ప్రధాని 2

# తెలంగాణ వడ్లు కొనుగోళ్లలో కేంద్రం కుంటిసాకులు



- 36లక్షల ఎకరాల్లో వరి పండిస్తున్న రైతులు
- కేంద్రాలకు నాణ్యమైన వడ్లు తీసుకుని రావాలి
- తేమ, మట్టిపెల్లలు లేకుండా చూసుకోవాలి
- అధికారులతో సమీక్షలో మంత్రి హరీష్ రావు

**సంగారెడ్డి, ఏప్రిల్ 18 (అక్షర వెలుగు):** తెలంగాణ వడ్లు కొనకుండా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కుంటి సాకులు చెబుతోందని కేంద్రం తీరుపై ఆర్థిక శాఖ మంత్రి హరీశ్ రావు ఫైర్ అయ్యారు. యాసంగిలో మన వద్ద 36 లక్షల ఎకరాల్లో వరి పండిస్తున్నారు. దేశంలోనే యాసంగిలో అత్యధిక విస్తీర్ణంలో వరి పండిస్తున్న రాష్ట్రం తెలంగాణ మాత్రమే అని మంత్రి హరీశ్ రావు అన్నారు. జిల్లా కలెక్టరేట్‌లో యాసంగి వడ్ల కొనుగోలుపై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని మంత్రి హరీశ్ రావు మాట్లాడారు. ధాన్యం కొనుగోళ్లతో ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం మీద 4,700కోట్ల రూపాయల భారం పడిందన్నారు. ఈసారి రా రైస్‌గా పట్టిస్తున్నాం కావున వడ్లు తడిస్తే పనికి రావన్నారు. వడ్లు 2

# ఆర్మీ కొత్తచీఫ్‌గా లెఫ్టినెంట్ జనరల్ మనోజ్ పాండే

రక్షణ మంత్రిత్వ శాఖ అధికారిక ప్రకటన




**న్యూఢిల్లీ, ఏప్రిల్ 18 (అక్షర వెలుగు):** భారత ఆర్మీకి కొత్త చీఫ్‌గా లెఫ్టినెంట్ జనరల్ మనోజ్ పాండే నియామకం అయ్యారు. ఇందుకు సంబంధించి రక్షణ మంత్రిత్వ శాఖ సోమవారం ఒక అధికారిక ప్రకటన చేసింది. ప్రస్తుతం ఆర్మీ చీఫ్‌గా ఉన్న జనరల్ ఎంఎం నవరణె స్థానంలో పాండే బాధ్యతలు చేపట్టన్నున్నారు. బిపిన్ రావత్ మరణంతో ఖాళీ అయిన సీడీఎస్ పోస్ట్‌ను ప్రస్తుత ఆర్మీ చీఫ్ నవరణెతో భర్తీ చేస్తారనే ప్రచారం నడిచింది. అయితే నవరణె ఏప్రిల్ చివరినాటికి రిటైర్ కానున్నారు. ఈ నేపథ్యంలో ఆర్మీ కొత్త చీఫ్‌గా.. ప్రస్తుతం వైస్ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్‌గా ఉన్న మనోజ్ పాండే నియామకం ఖరారు అయ్యింది. ఆర్మీ చీఫ్‌గా నియమితులు కాబోతున్న మొదటి ఇంజనీర్ మనోజ్ పాండేనే కావడం విశేషం. అంతకు ముందు మనోజ్ పాండే.. ఈశాన్య రాష్ట్రాల సరిహద్దు దేశాల కమాండింగ్ సెక్షన్‌లో విధులు నిర్వహించారు. సుమారు 39 ఏళ్ల ఆర్మీ అనుభవం ఉన్న మనోజ్ పాండే.. ఏప్రిల్ 30న బాధ్యతలు స్వీకరించనున్నారు.

# నర్సింగ్ కళాశాల వసతి గృహం తనిఖీ

కళాశాల,హాస్టర్ నిర్మాణానికి 40 కోట్లు ● స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి వెల్లడి



**కామారెడ్డి, ఏప్రిల్ 18 (అక్షర వెలుగు):** బాన్సువాడ నర్సింగ్ కళాశాల విద్యార్థినుల వసతి గృహాన్ని తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాస రెడ్డి అకస్మికంగా తనిఖీ చేశారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నూతనంగా నిర్మించిన మొదటి అంతస్తులో నర్సింగ్ కాలేజీ విద్యార్థినుల కోసం తాత్కాలికంగా వసతి గృహన్ని ఏర్పాటు చేశారు. సోమవారం ఉదయం స్థానిక ఆర్డీవో రాజాగౌడ్‌తో కలిసి అకస్మాత్తుగా వసతిగృహాన్ని తనిఖీ చేశారు. వసతి గృహంలో కలియ తిరుగుతూ సౌకర్యాలను గురించి 2

# బలంగా టీఆర్ఎస్ వ్యతిరేక గాలి



- రాహుల్ సభకోసం కార్యకర్తలను సన్నద్ధం
- పొత్తులకు అవకాశం లేదన్న షబ్బీర్ అలీ

**కామారెడ్డి, ఏప్రిల్ 18 (అక్షర వెలుగు):** వచ్చే ఎన్నికల్లో తాము టీఆర్ఎస్‌తో పొత్తు పెట్టుకునే ప్రసక్తే లేదని కాంగ్రెస్ నేత, మాజీమంత్రిషబ్బీర్ అలీ చేశారు. టిఆర్ఎస్‌కు వ్యతిరేక గాలి వీస్తోందని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ దూసుకుపోవడం ఖాయమని అన్నారు. వచ్చే నెలలో రాహుల్ గాంధీ తెలంగాణలో పర్యటిస్తున్న సందర్భంగా భారీగా జనసమీకరన చేస్తామని అన్నారు. టీఆర్ఎస్‌తో పొత్తుల విషయంలో వస్తున్న వార్తలపై ఇప్పటికే పార్టీ ఇన్‌ఛార్జ్ మాణిగంఠాకూకూర్ స్పందించారు. పొత్తు విషయంలో వస్తున్న 2

# కొన ఊపిరితో ఉండగానే పూడ్చి పెట్టారు

- రామకృష్ణ భార్య తీవ్ర ఆరోపణలు
- రామకృష్ణది పరువు హత్యకానదన్న సిఐ

**యాదాద్రి, ఏప్రిల్ 18 (అక్షర వెలుగు):** : యాదాద్రి జిల్లాలో సంచలనం సృష్టించిన పరువు హత్యలో కీలక విషయాలు వెలుగు చూస్తున్నాయి. ఊపిరితో ఉండగానే మట్టిలో పూడ్చారని రామకృష్ణ భార్య వెల్లడించింది. తన తండ్రి ఆస్తి కోసం తాము ఏనాడూ ఆశపడ లేదని ఆమె తెలిపింది. అయితే కేవలం కూతురు కులాంతర వివాహం చేసుకుందని.. కక్షతో సుపారీ ఇచ్చి హత్య చేయించారని రామకృష్ణ 2

# మరోమారు తెల్ల బంగారానికి భారీ ధరలు

పత్తి క్వింటాలు ధర రూ.12,130



**వరంగల్, ఏప్రిల్ 18 (అక్షర వెలుగు):** వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌లోపత్తి ధర మరోమారు భారీ ధర పలికింది. క్రమంగా పత్తిరాక తగ్గడంతో రోజురోజుకి ధర మాత్రం ఎగబాకుతున్నది. వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో క్వింటా పత్తి ధర రికార్డుల స్థాయిలో పలుకుతున్న తీరు 2

అక్షర వెలుగు తెలుగు దిన పత్రిక


# కష్టపడి చదివితే బంగారు భవిష్యత్ సాధ్యమవుతుంది

### సబిత ఇంద్ర రెడ్డి మరియు పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి



**పరిగి, ఏప్రిల్ 18 (అక్షర వెలుగు):** పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి గారి ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన "ఉచిత కోచింగ్" సెంటర్ ను జ్యోతి వెలిగించి ప్రారంభించిన రాష్ట్ర విద్య శాఖ మంత్రి శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి మరియు పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి మాట్లాడుతూ..ఉచిత శిక్షణ ఇవ్వడమే కాకుండా వారికి ఉచితంగా మధ్యాహ్న భోజనం, ఉచిత బస్ పాస్‌లు. యువత ఈ కొన్ని రోజులు సినిమాలు, షికార్లకు దూరంగా ఉంటే బంగారు భవిత సాధ్యమవుతుందన్నారు. దీంతో పాటు స్మార్ట్‌ఫోన్లు తక్కువగా వాడాలని, సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని కోరారు. మీరు గొప్పగా చదివి ఎక్కువ ఉద్యగాలు సంపాదిస్తే నేను ఆనంద పడతానని ఎమ్మెల్యే పేర్కోన్నారు. ప్రతి రోజు ఉదయం 10 నుండి సాయంత్రం 5 గంటల వరకు తరగతులు ఉంటాయని, ప్రతి ఒక్కరూ విధిగా రోజు తరగతులకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య , డీసీసీబీ చైర్మన్ మనోహర్ రెడ్డి , తెరాస రాష్ట్ర నాయకులు కొప్పుల అనిల్ రెడ్డి, నియోజకవర్గ అన్ని స్థాయిలో ఉన్న ప్రజాప్రతినిధులు, పోలీస్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకంలో పని అడిగిన వికలాంగులను అవమానించిన సెక్రటరీలను సస్పెండ్ చేయాలి

### దోమ ఎంపీడీఓ ఆఫీస్ ముట్టడికి ఎన్‌పీఆర్‌డీ పిలుపు



**దోమ, ఏప్రిల్ 18 (అక్షర వెలుగు):** వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఎన్‌పీఆర్‌డీ దోమ మండల కమిటీ ఆధ్వర్యంలో వికలాంగులకు ఉపాధి హామీలో పని కల్పించాలని ఉపాధి హామీ లో పని అడిగిన వికలాంగులను అవమానించిన పంచాయతీ సెక్రెటరీ లను సస్పెండ్ చేయాలని పల్లె ప్రకృతి వనం లో వికలాంగులకు పని కల్పించాలని వికలాంగుల పరిరక్షణ చట్టం 2016 నూతన చట్టం నో అమలు చేయాలని మండల కమిటీ ఆధ్వర్యంలో దోమ మండల ఆఫీస్ ముట్టడి చేయడం జరుగుతుంది విలేకర్ల సమావేశంలో జిల్లా అధ్యక్షుడు జె. దశరథ్ మాట్లాడుతూ దోమ మండల పరిధిలోని కొన్ని గ్రామ పంచాయతీల సెక్రటరీల దగ్గరికి వికలాంగులు ఉపాధి హామీ లో జాబ్ కార్డు ఇచ్చి మాకు పని కల్పించాలని అడిగితే ఆయా గ్రామాలకు చెందిన సెక్రటరీలు కొందరు ఆ వికలాంగులను వారి యొక్క వైకల్యాన్ని ఎత్తిచూపుతూ వికలాంగులను అవమానించే విధంగా పనిచేస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం మరియు ఐక్యరాజ్యసమితి నిబంధన ప్రకారం ప్రతి వికలాంగుని కి ఉపాధిహామీ జాబ్ కార్డు ఇచ్చి వారికి 150 రోజులు పని కల్పించాలని వికలాంగుల పరిరక్షణ చట్టం లో ఉన్నప్పటికీ అట్టి విషయాన్ని సెక్రటరీలు పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అని అన్నారు. గ్రామ సెక్రెటరీ లకు వికలాంగుల ఉపాధి హామీ చట్టం గురించి తెలియక పోతే పై అధికారులను అడిగి తెలుసుకో వలసిన అవసరం ఉంది కానీ వికలాంగుల సువైకల్యం ను ఎత్తి చూపి అవమానించడం ఏంటని ప్రశ్నించారు. వికలాంగులను అవమానించిన టువంటి సెక్రెటరీ లను తక్షణమే సస్పెండ్ చేయాలని ఎన్‌పీఆర్‌డీ సంఘంగా డిమాండ్ చేస్తున్నామన్నారు' అలాగే పల్లె ప్రకృతి వనంలో వికలాంగులకు పని కల్పించాలని ఎన్‌పీఆర్‌డీ డిమాండ్ చేస్తుంది అన్నారు. అలాగే దోమ మండలం ఉపాధి హామీ లో వికలాంగులకు అప్ కార్డ్స్ కావాలని దరఖాస్తుల తో సుమారు మూడు నెలల నుంచి వికలాంగులు ఈజీఎస్ ఆఫీసుల చుట్టూ తిరుగుతున్న వారికి పఠించుకోక పోవడంతో పాటు గత సంవత్సరం జూన్ లో జబ్ కార్డుల కోసం పెట్టిన దరఖాస్తు ఇంకా ఇప్పటి వరకు జబ్ కార్డ్స్ ఇవ్వకలేదని అన్నారు.వికలాంగులను ప్రభుత్వ అధికారులు సైతం అవమణిస్తున్నారు అని ఆవేదన వ్యక్తంచేశారు అలాగే వికలాంగులు ఉపాధిహామీ జాబ్ కార్డ్స్ ఇవ్వాలని కోరితే జాబ్ కార్డులు ఇవ్వకుండా వికలాంగులను అవమానిస్తున్న మండల స్థాయి ఉన్నతాధికారు లపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వికలాంగులుగా ఉన్నతాధికారులపై అలాగే వికలాంగులను అవమానించే విధంగా వ్యవహరిస్తున్న ఎంపీడీఓ మరియు ఏపీఓ లపై పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు . మండలం ఆఫీస్ ముట్టడి అలాగే ధర్నా కార్యక్రమనికి దోమ మండలం లోని వివిధ గ్రామాల వికలాంగులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమని విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు జే దశరథ కోరారు. కార్యక్రమంలోఎం.చుకయ్యా మండల్ అధ్యక్షుడు టివెంకటేష్ .మొగులైయ్యే గౌడ్ .కె.వెంకయియ్య తదితరులు పాల్గొన్నారు

## భారీ వర్షం ఈదురు గాలులకు హెూటల్ ధ్వంసం



**దోమ, ఏప్రిల్ 18 (అక్షర వెలుగు):** దోమ పరిధిలోనీ బొంపల్లి గ్రామంలో సోమవారం సాయంత్రం కురిసిన భారీ వర్షం ఈదురు గాలులకు హెూటల్ ధ్వంసం అయ్యింది. హెూటల్ లో లో ఉన్న సామగ్రి పూర్తిగా తడిసి ముద్దయ్యాయి. హెూటల్ కూలిపోవడంతో బాధితుడు లబోదిబోమన్నాడు. ప్రభుత్వం స్పందించి తమను ఆదుకోవాలని వేడుకున్నాడు. మండల కేంద్రంలో భారీగా వర్షం కురవడంతో. పలు చోట్ల చెట్లు, కరెంట్ వైర్లు కూడ తెగిపడడం జరిగింది.

## రేగా విష్ణు మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం



**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 18 (అక్షర వెలుగు):** సోమ వారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం సమత్ భట్టుపల్లి గ్రామ పంచాయతీలోని కుర్నవల్లిలోని తన నివాసం వద్ద తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు కరకగూడెం మండలం చోప్పాల గ్రామానికి చెందిన గోగు సమ్మయ్య అనారోగ్యంతో బాధపడుతుండటంతో వైద్య ఖర్చుల కోసం నిమిత్తం రేగా విష్ణు మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 10వేల రూపాయల చెక్కును రేగా కాంతారావు సోమవారం నాడు వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది.

## కోరంపల్లి నూతన గ్రామ పంచాయతీ భవనం ప్రారంభం

### అందోల్ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్



**మెదక్, ఏప్రిల్ 18 (అక్షర వెలుగు):** మెదక్ జిల్లా టేక్మాల్ మండల పరిధిలో కోరంపల్లి నూతన గ్రామ పంచాయతీ భవనం ప్రారంభించిన అందోల్ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ ఈసందర్భంగా ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ మాట్లాడుతూ కోరంపల్లి గ్రామ పంచాయతీ భవనం చాలా కాలంగా సంవత్సరం కాలంగా ప్రారంభం చేయాలేదు ఈరోజు భవనం సర్పంచ్ శ్రీనివాస్ తో కలిసి ప్రారంభం చేయడం సంతోషంగా ఉంది అని ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ అన్నారు రైతు లేనిదే దేశం లేదు అలాంటి రైతుల సమస్య వుంది కనుక మంజీరా ప్రతివారిక ప్రాంతంలో లిఫ్ట్ ఇరిగేషన్ రిపేర్లో వుంది త్వరలోనే పరిష్కారం చేస్తామని తెలిపారు ఇరిగేషన్ ద్వారా రైతులు తమ వ్యవసాయ రంగం మీద ఆధారపడి వ్యవసాయం చేస్తూ జీవనోపాధి కొరకు రైతులు ఆందోళనకు గురికాకుండా మీ సమస్యను మంత్రి హరిష్ రావు దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక రకాల సంక్షేమ పథకాలు అమలు చేశారు ముఖ్యమంత్రి కేసీఆర్ దళితుల అభ్యున్నతి కోసమే దళిత బందు పథకం కోసం నియోజకవర్గం లో ఇంకా ఎంత మంది ఉన్నారో వచ్చే ఏడాది కల్లా అందరికీ దళిత బందు పథకం ఇస్తాం అని అన్నారు త్వరలోనే నిరుపేద కుటుంబలకు డబుల్ బెడ్ రూం ఇల్లా స్థలం వుంటే మంజురు చేస్తామని హామీ ఇచ్చారు అదేవిధంగా కోరంపల్లి గ్రామ పంచాయతీ లో సీసీ రోడ్లులు పదిలక్షల తో త్వరలో ప్రారంభం చేస్తున్నాం అన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేసిందని ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ అన్నారు ఈకార్యక్రమంలో కోరంపల్లి గ్రామ సర్పంచ్ నాయికోటీ శ్రీనివాస్ ఉపసర్పంచ్.. మండల పార్టీ అధ్యక్షులు భక్తుల వీరప్ప, ఎంపీపీ స్వప్న రవి, జేడ్పీటిసి సర్వోని సరోజా, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విక్రమ్ గౌడ్, సర్పంచ్‌లు, సుప్రజా భాస్కర్, కవిత, అశోక్, సలీం, రవి, భూమయ్య, గ్రామ ఉపసర్పంచ్, వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం

### జిల్లా యెస్.పి రోహిణి, ఐ.పి.యెస్ ప్రియదర్శిని



**మెదక్, ఏప్రిల్ 18 (అక్షర వెలుగు):** సోమవారం ప్రజావాణి మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా యెస్.పి రోహిణి ప్రియదర్శిని ఐ.పి.యెస్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడం అయినది. ఈ కార్యక్రమంలో మెదక్ పట్టణం వెంకట్రావ్ నగర్ కాలానికి చెందిన గుండు కనకమ్మను తన భర్త, అత్తమామ, మరిది వేదిస్తున్నారని తన భర్త వారి ఫ్రెండ్స్ ని ఇంటికి తీసుకువచ్చి అర్ధరాత్రి వరకు ఇంట్లోనే తాగుతున్నారని తేదీ: 17.04.2022 నాడు నేను మా అమ్మ ఇంటికి వెళ్తే తన భర్త అక్కడికి అర్ధ రాత్రి వచ్చి నానా భూతులు తిడుతూ డోర్ పగలగొట్టాడనిపై వారితో తనకు ప్రాణభయం ఉన్నదని కావున తనకు న్యాయం చేయాలని ఫిర్యాదు చేయగా చట్టప్రకారం ఫిర్యాదికి తగిన న్యాయం చేయమని మెదక్ పట్టణ సి.ఐ.కి సూచనలు చేయటం జరిగింది. అలాగే మెదక్ పట్టణం పిట్లంబేస్ బారహిమామ్ వీదికి చెందిన నీంగమయుల దుర్గమ్మతమ ఇంటి పక్కన కల కటికే హరిలాల్ తూర్పునకు ఎటువంటి ప్రభుత్వ అనుమతి లేకున్నా వరసంది కానీ సెట్ బ్యాక్ విడవకుండా 3 సెప్టిక్ ట్యాంకులకు సంబందించిన డ్రైనేజి పైపులను వేస్తున్నారని అట్టి విషయంలో పైపులను వేయకండి అన్నందుకు మమ్మల్ని వారు,వారి బంధువులు బెదిరిస్తున్నారని కావున తనకు న్యాయం చేయాలని ఫిర్యాదు చేయగా చట్టప్రకారం ఫిర్యాదికి తగిన న్యాయం చేయమని మెదక్ పట్టణ యెస్.ఐ.గారికి సూచనలు చేయటం జరిగింది. ఈ రోజు జిల్లా నలుమూలల నుండి పలు ఫిర్యాది దారులు రావడం జరిగినది.

# నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు

### దోమ ఎస్ ఐ విశ్వజన్



**దోమ, ఏప్రిల్ 18 (అక్షర వెలుగు):** దోమ మండల పరిధిలోని గొడుగొనీ పల్లి గ్రామం వద్ద నిన్న రాత్రి పోలీసు అధికారులు తమ సిబ్బందితో కలిసి వాహన తనిఖీ లు చేపట్టారు రికార్డులు పరిశీలించి డ్రంకన్ డ్రైవ్ నిర్వహించారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై ఈ చలన్లు విధించారు.

## రేషన్ డీలర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

### భూక్య రాజు రేషన్ డీలర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షులు



**ములుగు, ఏప్రిల్ 18 (అక్షర వెలుగు):** గోవిందరావుపేట మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో వృత్తి పరగా రేషన్ డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి నూతనంగా వచ్చిన తాసిల్దారు అల్లం రాజ్ కుమార్ కృషి చేయాలని రేషన్ డీలర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షులు భూక్క రాజు అన్నారు సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఇటీవల బదిలీపై వచ్చి నూతనంగా విధుల్లో చేరిన తాసిల్దార్ రాజ్కుమార్ను రేషన్ డీలర్స్ అసోసియేషన్ అభినందనలు తెలిపింది ఈ సందర్భంగా తాసిల్దార్ అల్లం రాజ్ కుమార్ మరియు డిప్యూటీ తహసిల్దార్ మమతలను డీలర్స్ అసోసియేషన్ పూల బొకేల తో స్వాగతం పలికి శాలువాలు కప్పి సత్కరించారు ఈ సందర్భంగా రేషన్ డీలర్ అసోసియేషన్ అధ్యక్షులు రాజు నాయక్ మాట్లాడుతూ వృత్తి పరగా రేషన్ డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తాసిల్దార్ తమ వంతుగా సహకరించి పరిష్కరించాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల డీలర్లు అంకంరాజు వేణు ఆనందము విమల సంధ్యారెడ్డి ధనమ్మ యశోద గణేష్ లాల్ మరియు ఇతర డీలర్లు పాల్గొన్నారు

## పెగడపల్లి గ్రామంలో కాంగ్రెస్ జెండా ఆవిష్కరించిన కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళ ప్రధాన కార్యదర్శి ములుగు ఎమ్మెల్యే సీతక్క



**ములుగు, ఏప్రిల్ 18 (అక్షర వెలుగు):** కొత్తగూడ మండలంలోని పెగడపల్లి గ్రామంలో గ్రామ గ్రామాన కాంగ్రెస్ జెండా పోరు యాత్ర కార్యక్రమంలో భాగంగా సోమవారం పెగడపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ను ఆవిష్కరించారు ప్రజల సమస్యల ను తెలుసుకున్న ఎమ్మెల్యే సీతక్క తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకు రేషన్ కార్డులు వితంతు వికలాంగుల పింఛన్లు లేవు రోజు రోజుకు పెరుగుతున్న నిత్యావసర వస్తువుల సరుకుల ధరలు ఆకాశాన్ని అంటాయి బడుగు బలహీన వర్గాల ప్రజలు జీవనాన్ని కొనసాగించుకోలేక అల్లాడుతున్న ప్రజలు ప్రజలకు సంక్షేమ పథకాలు చేరాలంటే ఒక కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం రాబోయే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు పోడుభూముల సమస్యలు మన ప్రభుత్వం రాగానే పూర్తి పరిస్కరం అవుతుంది అని అన్నారు ఈ కార్యక్రమంలో చల్లా నారాయణ రెడ్డి టీపీసీసీ ఆర్గనైజింగ్ కార్యదర్శి వజ్జ సారయ్య మండల అధ్యక్షులు సుంకరబోయిన మోగిలి వర్కింగ్ ప్రెసిడెంట్ బాణోత్ విజయ రూప్సింగ్ ఎంపీపీ పులుసం పుష్పలత జడ్పీటీసీ బిట్ల శ్రీనివాస్ మండల ప్రధాన కార్యదర్శి బొల్లు రమేష్ బోనగిరి యాకయ్య డైరెక్టర్ కత్తుల గట్టయ్య ఉపసర్పంచ్ వెంకటనారాయణ కట్రాజు భిక్షపతి బిసి సెల్ నోముల ప్రశాంత్ యాదవ్ పోతుగంటి రాజేందర్ తదితరులు హాజరయ్యారు

# మ్యాన్‌హెూల్‌లో పడి బాలుడు మృతి

### అధికారుల నిర్లక్ష్యంతోనే బాలుడు మృతి గ్రామస్తుల ఆరోపణ





**ములుగు, ఏప్రిల్ 18 (అక్షర వెలుగు):** తాడ్వాయి మండల కేంద్రంలో మ్యాన్‌హెూల్‌లో పడి బాలుడు మృతి చెందిన సంఘటన జిల్లా కేంద్రంలోని తాడ్వాయి మండలం కోడిశల గ్రామంలో చోటు చేసుకుంది స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కొడిశాల గ్రామానికి చెందిన చేల సారయ్య చిన్న కుమారుడు రిత్విక్(17నెలలు) మిషన్ భగీరథ పైప్ లైన్ వాటర్ సప్లై చేసే మ్యాన్ హెూల్‌లో పడి మృతి చెందాడు మిషన్ భగీరథ అధికారులు వెంటనే ఎప్పటికప్పుడు మ్యాన్ హెూల్ మూసి వేయకపోవడంతోనే బాలుడు మృతి చెందాడని బాలుడి తల్లిదండ్రులు గ్రామస్తులు ఆరోపించారు నిర్లక్ష్యంగా వ్యవహరించిన మిషన్ భగిరథ అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు మృతుని కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా చెల్లించి అన్ని విధాల ఆదుకోవాలని కోరుతున్నారు బాలుడి మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## ప్రీ వెడ్డింగ్ షూట్‌లో అపశృతి

### ఎఫెక్ట్ కోసం పెట్టిన పొగతో తేనెటీగల దాడి

**హైదరాబాద్, ఏప్రిల్ 18 (అక్షర వెలుగు):** నగర శివారులో ప్రీ వెడ్డింగ్ షూట్ జంటపై తేనెటీగలు దాడిచేసి గాయపరిచిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. తేనెటీగల దాడిలో తీవ్రంగా గాయపడ్డ జంట నగరంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందారు. మహబూబ్‌నగర్‌కు చెందిన అనురాగ్‌రెడ్డి, శివాణి సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు. ఎల్‌బీనగర్‌లోని రాక్‌టౌన్ కాలనీలో ఉంటున్నారు. వీరికి మేలో పెళ్లి జరగనుంది. ప్రీ వెడ్డింగ్ షూట్ కోసం ఈ నెల 11న పెద్దఅంబర్‌పేట్ ఔటర్ రింగురోడ్డు సమీపంలోని కోహెడ గుట్టపైకి ఫొటో షూట్‌కు వెళ్లారు. ఫొటో ఎఫెక్ట్ కోసం పొగ పెట్టగా సమీపంలోని తేనె తుట్టెకు వ్యాపించి తేనెటీగలు వీరిపై దాడి చేశాయి. గుట్టపై ఆలయం ఉండడంతో గదిలోకి వెళ్లికొద్దిసేపు తలదాచుకున్నారు. తరవాత వారిని మలక్‌పేట్‌లోని యశోద ఆస్పత్రికి తరలించారు.

# బండి సంజయ్ యాత్రలో ఉద్రిక్తత

(మొదటి పేజి తరువాయి) పోలీసులు చెదరగొట్టారు. అయితే సంజయ్ యాత్రను అడ్డుకోవటంపై బీజేపీ నేతలు మండిపడ్డారు.అంతకుముందు అలంపూర్ నియోజకవర్గంలోని వేముల గ్రామంలో బండి సంజయ్ మాట్లాడారు. కాళేశ్వరం నీళ్లను ఫాంహౌస్‌కు తరలించేందుకు కేసీఆర్ లక్ష కోట్లు ఖర్చు పెట్టారన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలకు నీళ్లు ఎందుకు ఇవ్వటం లేదో కేసీఆర్ చెప్పాలన్నారు. రైతులను కేసీఆర్ మోసం చేస్తున్నారని ఆరోపించారు. నకలీ విత్తనాలతో రైతులు ఇబ్బందులు పడుతుంటే పట్టించుకోవటం లేదన్నారు. పాలమూరు ప్రాజెక్టులను కేసీఆర్ విస్మరించారని డీకే అరుణ అన్నా. ఆర్డీఎస్ ద్వారా జిల్లాకు నీళ్లు ఇవ్వాలన్నారు. ఈ క్రమంలో జిల్లాలో భాజపా రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ప్రజా సంగ్రామ పాదయాత్రలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. బండి సంజయ్ ఇటిక్యాల మండలం వేములలో ప్రసంగించిన అనంతరం పాదయాత్ర కొనసాగుతుండగా కొంతమంది తెరాస కార్యకర్తలు పాదయాత్రను అడ్డుకునే ప్రయత్నం చేశారు. దీంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అప్రమత్తమైన పోలీసులు తెరాస కార్యకర్తలను చెదరగొట్టారు. వారిని వేరే ప్రదేశానికి తరలించారు. అడ్డుకునే ప్రయత్నం చేస్తున్న తెరాస కార్యకర్తల వైపు భాజపా శ్రేణులు దూసుకెళ్లాయి. ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో... సీఎం కేసీఆర్‌కు వ్యతిరేకంగా భాజపా కార్యకర్తలు నినాదాలు చేశారు. అప్రమత్తమైన భాజపా జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ కలగజేసుకొని పార్టీ కార్యకర్తలకు నచ్చజెప్పడంతో పాదయాత్ర తిరిగి కొనసాగింది. ఉద్రిక్తతకు ముందుగా వేములలో ప్రసంగించిన బండి సంజయ్.. రాష్ట్రంలో తెరాస పాలనపై ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రజలకు కేసీఆర్ ఇచ్చిన హామీలేవీ ఇంతవరకూ నెరవేర్చలేకపోయారని ధ్వజమెత్తారు. నీళ్లు, నియామకాల విషయంలో కేసీఆర్ మాట తప్పారన్న బండి సంజయ్... కేంద్ర ప్రభుత్వాన్ని బదనాం చేసేందుకు యత్నిస్తున్నారని ఆరోపించారు. నేడు వేముల నుంచి బట్ల దిన్నె, షాబాద్ మీదుగా ఉదండపూర్ వరకు పాదయాత్ర సాగనుంది. కేసీఆర్ ఎన్నికల్లో గెలిస్తే గద్వాల జిల్లాకు నీళ్లిస్తామన్నారు. ఇప్పుడు ప్రజలను మోసం చేస్తున్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లాను రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోంది. అన్నీ హామీలే కానీ అమలులో మాత్రం శూన్యం. లీటర్ పెట్రోల్‌కు రూ.30 కమిషన్ తీసుకుంటూ కేంద్రాన్ని బదనాం చేస్తున్నారు. ప్రజలంతా ఈ మోసాన్ని గమనించాలని బండి సంజయ్ అన్నారు.

# వారసత్వంతో కాదు

### జవసత్వంతో ముందుకు వెళ్ళాలి

(మొదటి పేజి తరువాయి) ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రసంగిస్తూ... మనకు అప్పజెప్పిన బాధ్యతను చిత్తశుద్ధితో నిర్వహించాలన్న విషయాన్ని వారి జీవితం తెలియజేస్తుందన్నారు. రాజకీయాల్లో విలువలు, నైతికత తగ్గిపోతున్నాయని ఈ పరిస్థితి ప్రజాస్వామ్యానికి ఆందోళనకరమన్న ఆయన, రానున్న రోజుల్లో ఎలాంటి పరిస్థితులుంటాయోనని ఆవేదన వ్యక్తం చేశారు.రాజకీయనాయకులు తమ హెూదాకు, స్థాయికి తగినట్లుగా విమర్శలు, రాజకీయ ప్రకటనలుండేలా చూసుకోవాల్సిన అవసరం ఉందన్న ఉపరాష్ట్రపతి, ఇలాంటి వ్యక్తులు, ఇలాంటి విమర్శల కారణంగా ఆయా పార్టీలపై ప్రజల్లో నమ్మకం సన్నగిల్లుతోందన్నారు. పార్టీ మారే రాజకీయనాయకుల విషయంలోనూ మార్పు రావాల్సిన అవసరం ఉందన్న ఉపరాష్ట్రపతి.. పార్టీ మారడంతో పాటు పదవిని త్యజించే విధంగా మార్పు రావలసిన అవసరం ఉందని. ఇందుకోసం చట్టాల్లో మార్పులు చేయాల్సిన అవసరం కూడా ఉందన్నారు.అధికారమే పరమావధిగా ఇటీవలి కాలంలో రాజకీయపార్టీలు ఇస్తున్న ఎన్నికల హామీలు, ప్రణాళికల విషయంలో నిబద్ధత కనిపించడం లేదన్నారు. ఏ స్థాయిలో ఉన్న ప్రభుత్వమైనా సరే తమ ఆర్థిక పరిస్థితి ఏంటి? ఇస్తున్న హామీలకు నిధులు ఎలా వస్తాయనే అంశాన్ని పార్టీలన్నీ ప్రణాళికతో పాటు వివరించేలా చట్టంలో మార్పులు అవసరమని ఉపరాష్ట్రపతి సూచించారు. బాధ్యతారహితమైన, ఆచరణ సాధ్యం కాని హామీల కారణంగా ప్రజల్లో నమ్మకం సన్నగిల్లడంతోపాటు ఆర్థిక భారం పెరుగుతున్న విషయాన్ని ఉపరాష్ట్రపతి గుర్తుచేశారు. ఈ విషయంలో దేశవ్యాప్తంగా సమగ్రమైన చర్చ జరగాల్సిన అవసరం ఉందని సూచించారు. ప్రజలు కూడా ఈ విషయంలో బాధ్యతగా ఉండాల్సిన అవసరం ఉందని, ఐదేళ్ళకోసారి ఓటు వేయడం మాత్రమే కాకుండా, హామీలు నెరవేర్చనప్పుడు ప్రశ్నించాలని సూచించారు.ఎన్నికల్లో ధనం, కులం, మతం ప్రాధాన్యతలు పెరుగుతున్నాయని, ఇది ప్రజాస్వామ్యానికి చేటు చేస్తుందన్న ఉపరాష్ట్రపతి ప్రజలు కూడా.. కులం, మతం, ధనం కన్నా గుణం మిన్న అనే రీతిలో ఆలోచించి ఓటేయాలన్నారు. ప్రతికూల మార్పులను సకాలంలో గుర్తించి సరిదిద్దేందుకు ప్రయత్నించకపోతే ప్రజాస్వామ్యం బలహీనపడుతుందన్న ఉపరాష్ట్రపతి... వ్యవస్థలోని లోపాలను ప్రక్షాళన చేసి, విలువలతో కూడిన గమ్యం దిశగా ప్రపంచం మళ్ళినపుడే మెరుగైన సమాజం సాధ్యమవుతుందన్నారు. ప్రచార, ప్రసార సాధనాలు ప్రజాస్వామ్యపు నాలుగో స్తంభంగా ఈ దిశగా తమవంతు పాత్ర పోషించాలన్నారు. పత్రికలు అందించే సమాచారం సత్యానికి దగ్గరగా, సంచనానికి దూరంగా ఉండాలన్న ఆయన, వార్తలు అద్దంలా సమాజాన్ని ప్రతిబింబించాలని, సరిదిద్దుకునే అవకాశం కల్పించేవిగా ఉండాలని సూచించారు.ప్రముఖ రాజకీయ నాయకుడు, పేదల పక్షపాతి అయిన శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు గారి విగ్రహాన్ని ఆవిష్కరించడంపై హర్షం వ్యక్తం చేసిన ఉపరాష్ట్రపతి, 27 సంవత్సరాలు జిల్లాపరిషత్ చైర్మన్ గా పని చేసిన పిన్నమనేని కోటేశ్వరరావు అసాధారణ నాయకుడని తెలిపారు. కృష్ణా జిల్లా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి విషయంలో పిన్నమనేని చేసిన కృషి, ప్రభుత్వ ఉపాధ్యాయులను ప్రోత్సహించేందుకు వారు చేపట్టిన కార్యక్రమాలు నేటికీ ఆదర్శనీయమైనవన్నారు. విద్యార్థుల ప్రతిభ ఆధారంగా ఉపాధ్యాయులకు సన్మానాలు, పారితోషికాలు అందించేందుకు వారు శ్రీకారం చుట్టిన విషయాన్ని ఉపరాష్ట్రపతి గుర్తుచేశారు. శ్రీ కోటేశ్వరరావు గారితో, వారి కుటుంబ సభ్యులతో తనకు వ్యక్తిగతంగా ఎంతో ఆత్మీయానుబంధం ఉందన్నారు. నాయకుడికి పర్యాయపదంగా నిలిచిన వెంకటేశ్వరరావు గారి జీవితం నుంచి యువత ప్రేరణపొందాలన్నారు.ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్ ఉప్పల హరికృష్ణ, ఆంధ్రప్రదేశ్ గృహనిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్, మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాల శౌరి, విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శ్రీనివాస్ (నాని), మచిలీపట్నం శాసనసభ్యులు, మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య (నాని), గుడివాడ శాసనసభ్యులు శ్రీ కొడాలి వెంకటేశ్వరరావు (నాని), ఆంధ్రప్రదేశ్ విప్ సామినేని ఉదయ భాను, మచిలీపట్నం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మోక వెంకటేశ్వరమ్మ, కేంద్ర మాజీ విజిలెన్స్ కమిషనర్ కె.వి.చౌదరి, ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




# చలన చిత్రం

## ఎఫ్-3పై భారీ అంచనాలు 22న మరో లిరికల్ సాంగ్ విడుదల




విక్టరీ వెంకటేశ్, మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ హీరోలుగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కుతోన్న కామెడీ ఎంటర్ టైనర్ 'ఎఫ్ 3' విడుదల కావాల్సి ఉంది. తమన్నా, మెహ్రీన్ లు కథానాయికలుగా కొనసాగుతుండగా.. రెండో భాగంలో అదనంగా సునీల్ పాత్రను చేర్చారు. మొదటి భాగంలోని పాత్రలతోనే రూపొందుతున్న ఈ సినిమా మరో సరికొత్త కథాంశంతో తెరకెక్కుతోంది. ఈ భాగంలో వెంకీ రేచీకటితో బాధపడే పాత్ర చేస్తుండగా.. వరుణ్ నత్తితో అవస్థలు పడే పాత్రను చేయబోతున్నాడు. ఈ రెండు పాత్రల బలహీనతలే ఈ సినిమా బలం అని దర్శకుడు అనిల్ రావిపూడి చెబుతున్నారు. ఇక ఈ సినిమాకి వెంకీ, వరుణ్ ల కామెడీ ప్రేక్షకుల్ని కడుపుబ్బా నవ్విస్తుందని టాక్. ఇక ఈ సినిమాకు సంబంధించిన ఫస్ట్ సింగిల్ ఇదివరకూ విడుదల కాగా.. త్వరలో రెండో సింగిల్ ను కూడా విడుదల చేస్తున్నట్టు మేకర్స్ ప్రకటించారు. చిత్రం మే 27న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానున్న నేపథ్యంలో ప్రమోషన్స్ లో భాగంగా ఈ పాటను విడుదల చేయబోతున్నారు. 'ఊ.. ఆ.. అహ అహ' అంటూ సాగే రెండో లిరికల్ సాంగ్ ను ఏప్రిల్ 22న వదలబోతున్నారు ఈ సందర్భంగా విడుదలైన స్పెషల్ పోస్టర్ ఆకట్టుకుంటోంది. దేవీ శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాలోని స్పెషల్ సాంగ్ పూజా హెగ్డే పై చిత్రీకరణ జరుపుకుంటోంది. అతి త్వరలో ఆ పాటను కూడా వదలబోతున్నారు మేకర్స్. 'ఎఫ్ 2' కన్నా పెద్ద విజయాన్ని 'ఎఫ్ 3' సొంతం చేసుకుంటుందని మేకర్స్ ధీమాగా చెబుతున్నారు. మరి సెకండ్ సింగిల్ కు ఏ రేంజ్ లో రెస్పాన్స్ వస్తుందో చూడాలి.

## కృష్ణ వ్రింద విహారి టీజర్‌కు మంచి రెస్పాన్స్




యంగ్ హీరో నాగశౌర్య తాజా చిత్రం 'కృష్ణ వ్రింద విహారి'. అనీష్ కృష్ణ దర్శకత్వంలో, ఐరా క్రియేషన్స్ బ్యానర్ పై ఉషా మూల్పూరి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. షెర్లీ సెటియా కథానాయికగా నటిస్తున్న సినిమా ఒక రొమాంటిక్ లవ్ స్టోరీ. దానికి తగ్గట్టుగానే ఈ సినిమాలోని సన్నివేశాల్ని యూత్ కు కనెక్ట్ అయ్యే రీతిలో రాసుకున్నాడు దర్శకుడు. ఇటీవల విడుదలైన ఈ సినిమా టీజర్ ప్రామిసింగ్‌గా ఉంది. అలాగే ఇదివరకు విడదలైన ఈ సినిమాలోని సింగిల్స్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ నేపథ్యంలో సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. నిజానికి ఈ సినిమాను ఏప్రిల్ 22న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్స్ లో విడుదల చేయాలనుకున్నారు. దానికి సంబంధించిన ప్రకటనను కూడా ఇచ్చారు. అయితే అదేరోజున మరికొన్ని సినిమాలు విడుదలవుతుండడంతో 'కృష్ణ వ్రింద విహారి' చిత్రాన్ని వాయిదా వేశారు మేకర్స్. ఈ సినిమాను మే 20న విడుదల చేయబోతున్నట్టు సమాచారం. యువ సంగీత దర్శకుడు మహతి స్వరసాగర్ సంగీతం అందిస్తున్న ఈ సినిమా నాగశౌర్యకి ఏ స్థాయిలో సక్సెస్ అందిస్తుందో చూడాలి.





## ఆచార్యలో భలే భలే బంజారా పాట

సినిమా ప్రమోషన్స్ ఎంత బాగుంటే..అంతగా సినిమా ప్రేక్షకుల్లోకి దూసుకుని పోతుంది. అందుకే స్టార్ హీరోలు, చిన్న హీరోలు అనే తేడా లేకుండా అందరూ తమ సినిమా ప్రమోషన్స్ కోసం బాగా టైం కేటాయిస్తూ ఉంటారు. ఇప్పుడు మెగాస్టార్ చిరంజీవి కూడా ఇదే చేస్తున్నాడు. తాజాగా ఆయన నటిస్తున్న ఆచార్య సినిమా ఏప్రిల్ 29న విడుదల కానుంది. కొరటాల తెరకెక్కించిన ఈ సినిమాపై అంచనాలు బాగానే ఉన్నాయి. ఇదిలా ఉంటే తాజాగా ఈ సినిమా ప్రమోషన్ కార్యక్రమాలు మరింత జోరందు కున్నాయి. ఈ క్రమంలోనే సినిమాలోని ఒక పాటను విడుదల చేయడానికి చిరంజీవి, రామ్ చరణ్, కొరటాల శివ ముగ్గురు ఒకే ఫ్రేమ్ లోకి వచ్చారు. సరదాగా ముచ్చట్లు చెప్పుకుంటూ ఈ పాట గురించి అభిమానులతో పంచుకున్నారు. భలే భలే బంజారా అంటూ సాగే ఈ పాట విడుదల కానుంది. చిరంజీవి, రామ్ చరణ్ ఇద్దరూ ఈ పాటలో డాన్స్ చేయడంతో దీనిపై అంచనాలు పెరిగిపోతున్నాయి. మణిశర్మ సంగీతం అందించిన ఈ చిత్రంలోని పాటలకు ఇప్పటికే మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా మరో పాట విడుదలకు సిద్ధం చేస్తున్నారు. పైగా తండ్రి కొడుకులు కలిసి డాన్స్ చేసిన పాట కావడంతో దీనిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు దర్శక నిర్మాతలు. అందుకే ఎప్పుడు కెమెరా ముందుకు రాని కొరటాల కూడా ఈ పాట ప్రమోషన్ కోసం వచ్చాడు. పాటపై అందరికీ ఆసక్తి పెరిగిపోయింది. అంటూ చిరంజీవి కాన్ఫిడెంట్ గా చెబుతున్నాడు.



## 20న అంటే సుందరానికి,, టీజర్ విడుదల




విభిన్న తరహా కథలను ఎంచుకుంటూ తన నటనతో ప్రేక్షకులను ఎప్పటికప్పుడు మెస్మరైజ్ చేస్తుంటాడు నాచ్యురల్ స్టార్ నాని. రొటీన్ భిన్నంగా విభిన్న కథలను ఎంచుకుంటూ మినిమమ్ గ్యారెంటీ హీరోగా పేరు తెచ్చుకున్నాడు. ప్రస్తుతం ఈయన నటించిన లేటెస్ట్ మూవీ 'అంటే సుందరానికి'. 'బ్రోచేవారెవరురా' ఫేం వివేక్ ఆత్రేయా దర్శకత్వం వహించాడు. రొమాంటిక్ కామెడీ నేపథ్యంలో తెరకెక్కిన ఈ చిత్రం షూటింగ్‌ను పూర్తి చేసుకుంది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులలో బిజీగా ఉంది. మొదటి నుంచే ఈ సినిమాపైన ప్రేక్షకులలో మంచి అంచనాలు నెలకొన్నాయి. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన బిగ్ అప్‌డేట్‌ను మేకర్స్ ప్రకటించారు.ఇక ఈ చిత్రం జూన్ 10న ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు మేకర్స్ ఇదివరకే ప్రకటించారు. ఈ క్రమంలో చిత్రబృందం ఎప్పటికప్పుడు ఒక అప్‌డేట్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తూ సినిమాపై అంచనాలను పెంచుతున్నారు. తాజాగా ఈ చిత్రం నుంచి మరో అప్‌డేట్‌ను ప్రకటించారు. ఈ చిత్ర టీజర్‌ను ఏప్రిల్ 20న ఉదయం 11.07 నిమిషాలకు విడుదల చేయబోతున్నట్లు వెల్లడించారు. అంతే కాకుండా పోస్టర్‌ను కూడా విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో నాని తన భుజంపై నజ్రీయా కొంగును పట్టుకుని ఇద్దరు నవ్వుతూ కెమెరాకి ఫోజులిస్తున్నారు. ప్రస్తుతం ఈ పోస్టర్ నెట్టింట వైరల్‌గా మారింది. ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తుంది.

## జనతా గ్యారేజ్ తరవాత ఎన్టీర్‌తో కొరటాల మరో చిత్రం



సందేశాత్మక సినిమాలను తెరకెక్కిస్తూ సినీరంగంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపును తెచ్చుకున్న దర్శకుడు కొరటాల శివ. రైటర్‌గా సినీ కెరీర్‌ను ప్రారంభించిన శివ ప్రభాస్ నటించిన 'మిర్చి' సినిమాతో దర్శకుడిగా మారి వరుసగా బ్లాక్ బాస్టర్ హిట్లను సాధించాడు. ప్రస్తుతం శివ తెరకెక్కించిన 'ఆచార్య' విడుదలకు సిద్ధంగా ఉంది. చిరంజీవి ప్రధాన పాత్రలో నటించిన ఈ చిత్రంలో రామ్‌చరణ్ కీలకపాత్రలో నటించాడు. ప్రస్తుతం ఈ చిత్రం ప్రమోషన్లను జరపడంలో బిజీగా ఉంది. ఇక శివ తన తదుపరి సినిమాను ఎన్టీఆర్‌తో చేయనున్నట్లు గతంలోనే ప్రకటించాడు. తాజాగా ఈ ప్రాజెక్ట్‌పై శివ మేజర్ అప్‌డేట్‌ను తెలిపాడు. కొరటాల శివ, ఎన్టీఆర్ కాంబోలో తెరకెక్కుతున్న రెండవ సినిమాపై ప్రేక్షకులలో భారీగా అంచనాలున్నాయి. గతంలో వీళ్ళ కాంబోలో వచ్చిన 'జనతా గ్యారేజ్' బాక్సాఫీస్ దగ్గర ఘన విజయం సాధించింది.




## ఢిల్లీ కేపిటల్స్ జట్టులో కొవిడ్ కలకలం

### క్వారంటైన్‌కే పరిమితంఅయిన ఆటగాళ్లు



**ముంబై, ఏప్రిల్ 18 (అక్షర వెలుగు):** ఢిల్లీ కేపిటల్స్ జట్టులో కొవిడ్ కలకలం రేగింది. తమ తర్వాతి గేమ్ కోసం జట్టు సభ్యులు నేడు పూణె వెళ్లాల్సి ఉండగా రద్దు చేసుకుని క్వారంటైన్‌కే పరిమితమయ్యారు. ఆటగాళ్లకు కరోనా టెస్టులు నిర్వహించనున్నారు. జట్టు ఫిజియో పాట్రిక్ ఫర్హాత్‌కు ఇటీవల కరోనా సంక్రమించడంతో ఆయన ఐసోలేషన్‌లోకి వెళ్లారు. తాజాగా ఆటగాళ్లకు నిర్వహించిన ర్యాపిడ్ యాంటిజెన్ పరీక్షల్లో ఓ ఆటగాడు, మసాజ్ చేసే వ్యక్తి ఒకరు కరోనా బారినపడినట్టు తేలింది. దీంతో వారికి ఆర్టీపీసీఆర్ పరీక్షలు నిర్వహించాలని నిర్ణయించారు. ఢిల్లీ శిబిరంలో కరోనా కలకలం నేపథ్యంలో బుధవారం ఏప్రిల్ 20న పంజాబ్ కింగ్స్‌తో జరగాల్సిన మ్యాచ్‌ను రీషెడ్యూల్ చేసే అవకాశం ఉంది. అయితే, షెడ్యూల్ మార్చే అవకాశం లేదని, యథాప్రకారమే మ్యాచ్ జరుగుతుందన్న వార్తలు కూడా వినిపిస్తున్నాయి. ఈ నెల 20, 22 తేదీల్లో ఢిల్లీ కేపిటల్స్ పూణెలో రెండు మ్యాచ్‌లు.. పంజాబ్, రాజస్థాన్ రాయల్స్‌తో ఆడాల్సి ఉంది. ఢిల్లీ క్యాపిటల్స్ క్యాంప్‌లో కరోనా కల్లోలం కొనసాగుతుంది. మూడు రోజుల కిందట 15న జట్టు ఫిజియో ప్యాట్రిక్ ఫర్హాట్‌కు కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ కాగా, తాజాగా ఇద్దరు ఆటగాళ్లు మహమ్మారి బారిన పడ్డారని సమాచారం. కోవిడ్ పాజిటివ్‌గా నిర్ధారణ అయిన వారిలో ఆల్‌రౌండర్ మిచెల్ మార్ష్ ఉన్నట్లు ప్రచారం జరుగుతుంది. అయితే మార్ష్‌కు ఇవాళ ఉదయం నిర్వహించిన ర్యాపిడ్ యాంటిజెన్ టెస్ట్‌లో పాజిటివ్ రిపోర్ట్ వచ్చిందని, అనంతరం చేసిన ఆర్టీపీసీఆర్ పరీక్షల్లో నెగెటివ్‌గా నిర్ధారణ అయ్యిందని రకరకాల ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఈ ప్రచారాల నేపథ్యంలో ఢిల్లీ క్యాపిటల్స్ అభిమానుల్లో సందిగ్ధత నెలకొంది. ఏప్రిల్ 20న ఢిల్లీ క్యాపిటల్స్, పంజాబ్ కింగ్స్ జట్ల మధ్య మ్యాచ్ జరుగుతుందా లేదా అని డైలమా కొనసాగుతుంది. మరోవైపు కోవిడ్ బారినపడ్డట్టుగా చెబుతున్న ఆ రెండో ఆటగాడు ఎవరో తెలియక అభిమానులు తలలు పట్టుకున్నారు. ఈ పుకార్ల నేపథ్యంలో డీసీ యాజమాన్యం కానీ, ఐపీఎల్ వర్గాలు కానీ ఇంతవరకు స్పందించకపోవడంతో ఈ వార్తల్లో నిజం లేకపోలేదని అభిమానులు భావిస్తున్నారు. ఇదిలా ఉంటే, ప్రస్తుత ఐపీఎల్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ ఇప్పటివరకు ఆడిన 5 మ్యచ్‌ల్లో 2 విజయాలు, 3 పరాజయాలతో పాయింట్ల పట్టికలో ఎనిమిదో స్థానంలో ఉంది.

## వచ్చే ఏడాదే విమెన్స్ ఐపిఎల్

### ఆరుజట్లతో నిర్వహించే ఆలోచన



**ముంబై, ఏప్రిల్ 18 (అక్షర వెలుగు):** మహిళల క్రికెట్‌కు సంబంధించి ఓ శుభవార్త వచ్చింది. విశ్వవ్యాప్తంగా ఉన్న మహిళా క్రికెటర్లు, అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న విమెన్స్ ఐపీఎల్‌కు ముహూర్తం ఖరారైనట్లు తెలుస్తోంది. పురుషుల ఐపీఎల్ తరహాలోనే వచ్చే ఏడాది (2023) నుంచి ఆరు జట్లతో కూడిన మహిళా ఐపీఎల్ నిర్వహించేందుకు రంగం సిద్ధమైనట్లు సమాచారం. తాజాగా జరిగిన మహిళ వన్డే వరల్డ్ కప్ ఊహాలకతీతంగా సక్సస్ కావడంతో మహిళల ఐపీఎల్‌కు పావులు చకచకా కదులుతున్నాయి. తాజాగా జరిగిన బీసీసీఐ గవర్నింగ్ కౌన్సిల్ మీటింగ్‌లో వుమెన్స్ ఐపీఎల్ గురించి చర్చించిన అధికారులు, వచ్చే ఏడాది వేసవిలో ఆరు జట్లతో లీగ్‌ను ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేయాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. లీగ్‌కు సంబంధించి పూర్తి సమాచారం అతి త్వరలో వెల్లడించే అవకాశం ఉంది. కాగా, ఐపీఎల్ తర్వాత ప్రారంభమైన బిగ్ బాష్ లీగ్, కరీబియన్ ప్రీమియర్ లీగ్‌ల్లో ఇదివరకే మహిళల టోర్నీలు మొదలయ్యాయి. ఈ టోర్నీలకు పురుషుల టోర్నీలతో సమానంగా ఆదరణ లభిస్తుంది. స్మృతి మంధాన, హర్మన్‌ప్రీత్ కౌర్, షెఫాలీ వర్మ, జెమిమా రోడ్రిగ్స్, దీప్తి శర్మ వంటి భారత ప్లేయర్లు బీబీఎల్‌లో పాల్గొని సత్తా చాటారు.

## అంతర్జాతీయ స్విమ్మింగ్‌లో వేదాంత్

### బంగారు పతకం సాధించిన మధావన్ తనయుడు



**కొపెన్‌హగెన్,ఏప్రిల్ 18 (అక్షర వెలుగు):** డానిష్ ఓపెన్ అంతర్జాతీయ స్విమ్మింగ్ టోర్నమెంట్‌లో భారత స్విమ్మర్ వేదాంత్ మాధవన్ మరోసారి మెరిశాడు. ఏప్రిల్ 17 పురుషుల 1500 మీటర్ల ఫ్రీస్టయిల్ విభాగంలో రజతం సాధించిన వేదాంత్.. 18న 800 మీటర్ల ఫ్రీస్టయిల్ విభాగంలో బంగారు పతకం సాధించాడు. వేదాంత్ 800 మీటర్ల లక్ష్యాన్ని 8 నిమిషాల 17:28 సెకెన్లలో పూర్తి చేశాడు. వేదాంత్ రజతం పతకం నెగ్గి రోజు తిరగకుండానే పసిడి సాధించడం విశేషం. సినీ నటుడు మాధవన్ కుమారుడైన వేదాంత్ (16) ఇటీవలి కాలంలో జాతీయ, అంతర్జాతీయ వేదికలపై వరుస పతాకలు సాధిస్తూ సత్తా చాటుతున్నాడు. గతేడాది జాతీయ జూనియర్ చాంపియన్‌షిప్‌లో నాలుగు రజతాలు, మూడు కాంస్య పతకాలు సాధించిన వేదాంత్.. లాత్వియా ఓపెన్‌లో కాంస్యం, తాజాగా డానిష్ ఓపెన్‌లో బంగారు, రజత పతకాలు సాధించాడు. వేదాంత్ అంతర్జాతీయ వేదికలపై వరుస పతకాలు సాధిస్తుండటంతో అతని తండ్రి మాధవన్ పుత్రోత్సాహంతో పొంగిపోతున్నాడు. మరోవైపు వేదాంత్ సాధించిన విజయాల పట్ల యావత్ భారత చలనచిత్ర సీమ ఆనందం వ్యక్తం చేస్తుంది. దక్షిణాదికి చెందిన మాధవన్.. తెలుగు, తమిళ చిత్రాలతో పాటు బాలీవుడ్‌లోనూ టాప్? హీరోల్లో ఒకడిగా కొనసాగుతున్నాడు. కాగా, డానిష్ ఓపెన్‌లో కొడుకు సాధించిన ఘనతకు సంబంధించిన వీడియోను మాధవన్ స్వయంగా ఇన్‌స్టాలో షేర్

## ముంబై,చెన్నైలు వెనక్కి తగ్గినట్లేనా ?

### ఐపిఎల్‌లో దూసుకొచ్చిన కొత్త జట్లు

**ముంబై, ఏప్రిల్ 18 (అక్షర వెలుగు):** ఐపీఎల్ 2022 సీజన్ మంచి రసవత్తరంగా కొనసాగుతోంది. మొత్తం 10 జట్లతో కూడిన ఈ సీజన్ మ్యాచ్‌లు వీక్షకులను కట్టిపడేస్తుంటే కొత్తరికార్డులు మొదలయ్యాయి. ముఖ్యంగా బ్యాట్స్‌మెన్ల మెరుపులు, బౌలర్ల గర్జనలు, ఫీల్డర్ల సాహసాలు టోర్నీకి ఆకర్షణగా మారాయి. అయితే ఈ సీజన్‌లో మరో ప్రత్యేకత ఏంటంటే.. కొత్తగా అడుగుపెట్టిన రెండు జట్లు అదరగొడుతుండగా.. గత సీజన్లలో ఛాంపియన్లుగా వెలుగొందిన రెండు జట్లు ఘోర ఓటములను చవిచూస్తున్నాయి. మాజీ ఛాంపియన్లు ఘోరపరాభవాన్ని ఎదుర్కొంటున్న వేళ ఈ ఏడాదే కొత్తగా అడుగుపెట్టిన రెండు జట్లు అద్భుతంగా రాణిస్తున్నాయి. ముఖ్యంగా గుజరాత్ టైటాన్స్ ఇప్పటివరకు మొత్తం 6 మ్యాచులు ఆడి అందులో ఐదింటిని గెలుపొందింది. పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలిచింది. ఇక లక్నో సూపర్ జెయింట్స్ కూడా 6 మ్యాచులు ఆడి నాలుగింట్లో విజయబావుటా ఎగరేసింది. పాయింట్స్ టేబుల్‌లో రెండవ స్థానంలో కొనసాగు తోంది. స్టార్ ప్లేయర్లు ఉన్నా పరాజయాలను తప్పించుకోలేకపోతున్నాయి. ముఖ్యంగా ఐపీఎల్‌లో విజయవంతమైన జట్టుగా పేరున్న ముంబై ఇండియన్స్ డీలా పడింది. ఇప్పటివరకు ఆరు మ్యాచులు ఆడి అన్నింటిలోనూ ఓటమిపాలయింది. దీంతో ఇదివరకెప్పుడూ చూడని ఆరంభ పరాభవాన్ని ఆ జట్టు ఎదుర్కొంటోంది. మరో జట్టు చెన్నై సూపర్ కింగ్స్ పరిస్థితి కూడా ఇలాగే ఉంది.



## టెన్నిస్‌లో తీవ్రవిషాదం రోడ్డు ప్రమాదంలో విశ్వదీన్ దయాళన్ రోడ్డు మృతి



**గువాహటి, ఏప్రిల్ 18 (అక్షర వెలుగు):** తమిళనాడుకు చెందిన 18 ఏళ్ల టేబుల్ టెన్నిస్ క్రీడాకారుడు విశ్వదీన్ దయాళన్ రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయాడు. కారులో గువాహటి నుంచి షిల్లాంగ్ వెళ్తుండగా జరిగిన ప్రమాదంలో అతడు మృతి చెందినట్టు టేబుల్ టెన్నిస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (టీటీఎఫ్ఐ) తెలిపింది. నేటి నుంచి 83వవ సీనియర్ నేషనల్, అంతర్రాష్ట్ర టేబుల్ టెన్నిస్ చాంపియన్‌షిప్స్ ప్రారంభం కానుండగా, పాల్గొనేందుకు సహచరులైన సంతోష్ కుమార్, అవినాష్ ప్రసన్నాజీ శ్రీనివాసన్, కిషోర్ కుమార్‌లతో కలిసి వెళ్తుండగా ఈ ప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో వీరు ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. ప్రస్తుతం వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్టు వైద్యులు తెలిపారు. షంగ్‌బంగ్లా ప్రాంతంలో రోడ్డుపై ఎదురుగా వచ్చిన 12 చక్రాలున్న భారీ ట్రైలర్ డివైడర్‌ను, ఆ వెంటనే కారును ఢీకొట్టి పక్కనే ఉన్న గొయ్యిలో పడిపోయింది. ఈ ఘటనలో ట్యాక్సీ డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందాడు.

Edited, Printed, Published & owned by **GOSUKONDA PRUDHVIRAJU**, Published From, H.No. 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, TELANGANA,
Printed at **GPR PUBLICATIONS**. H.NO: 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, Editor: **GOSUKONDA PRUDHVIRAJU**,
TITLE CODE.TELTEL02057, Cell:8464816456 Email: aksharavelugudaily@gmail.com, Website: www.aksharavelugu.com